# కర్తవ్యం

జగదాంబ జంక్షన్...హార్ట్ ఆఫ్ ది విశాఖ సిటీ. నాలుగు రోడ్ల కూడలి...

అవుడు సమయం సుమారుగా 8 గంటల 50 నిమిషాలు.

ఫస్ట్ షో సినిమా చూసి వస్తున్న జనం చిత్రాలయా థియేటర్ మీదుగా వస్తూ జగదాంబ ట్రాఫిక్ సిగ్నల్ పాయింట్‌లో ఆగిపోతున్నారు, వాహనాల రద్దీ కారణంగా.

జగదాంబ థియేటర్‌కి రైట్ సైడ్ ఆపోజిట్ కార్నర్‌లో ఫుట్‌పాత్‌ని ఆనుకుని చాలా షాపులు వరుసగా ఉన్నాయి.


అదే కార్నర్‌లో ఓ షూమార్ట్ ముందు కరెంట్ పోల్ నీడ పడుతున్న చోట నిలబడి ఉన్నాడు, పాతికేళ్ళ యువకుడు ఒకతను.

లైట్ బ్లూ జీన్స్ పాంటులో స్కై కలర్ స్టోన్ వాష్ షర్ట్ ఇన్‌షర్ట్ చేశాడు. లుకింగ్ వెరీ హేండ్సమ్.

అతని చూపులు నల్ల చిరుత చూపులులా చాలా చురుగ్గా ఉన్నాయి.

వివిధ వృత్తులు, ప్రవృత్తులు కలిగి ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు రోడ్లమీద, పేవ్‌మెంట్స్ మీద సాగిపోతున్న జన సమూహాన్ని పరిశీలిస్తూ శబ్ద కాలుష్యాన్ని వాహనాలు విసర్జించే కార్బన్ మోనాక్సైడ్‌ని ఓపిగ్గా భరిస్తూ అతను అక్కడే నిలబడి ఉన్నాడు చాలాసేపటి నుండి.

దూరంగా ఎక్కడో ఏదో మీటింగ్ జరుగుతున్నట్టుంది. గంటన్నర నుండి చెప్పిందే చెప్పి ఎవరో మైకు రాక్షసుడు ఒకడు జనం తాలూకు సహనాన్ని విపరీతంగా కొల్లగొట్టుకుంటున్నాడు. ఆ ఆనందాన్ని తట్టుకోలేక వాళ్ళు ఈలలు, కేకలు వేస్తున్నారు.



– గొర్ల రామకృష్ణ

* * *

ఎవరూ ఊహించని సంఘటన సరిగ్గా అప్పుడు జరిగింది. "దొంగ బాబోయ్, దొంగ నా బంగారు గొలుసు తెంపుకుని పారిపోతున్నాడ"ని ఓ మహిళ చేస్తున్న ఆర్తనాదాలు, ఆ రణగొణ ధ్వనులను అధిగమించి 'ఢంకా' దెబ్బల్లా మారుమ్రోగాయి.

ఆ అరుపులు విని బీట్ కానిస్టేబుల్ అదిరిపడి అతని నోట్లోని విజిల్ వదిలేసినంత పని చేశాడు. అతను సర్దుకుని తిరిగి సిగ్నల్స్ ఇవ్వడానికి నిమిషం పట్టింది.

ఈ లోపల ఎక్కడ ట్రాఫిక్ అక్కడ నిలిచిపోయింది. దారినపోయే జనంతోపాటు ఆ చుట్టుపట్ల షాపింగ్‌కి వచ్చిన వాళ్ళు కూడా ఆమె చుట్టూ గుమిగూడారు "ఏం జరిగిందంటూ?"

గొలుసు లాగినవుడు బాగా ఒరుసుకోవడంవలన చర్మం తెగి పచ్చటి ఆమె శరీరంపై ఎర్రటి రక్తపు చారిక స్పష్టంగా తెలుస్తూంది.

జీన్స్‌పాంటు యువకుడు ఒక దిశలో పరుగు ప్రారంభించాడు. అతని కదలికలు వేటను చూసిన పులి కదలికలలా ఉన్నాయి.

నైట్ రౌండ్స్‌కి బయలుదేరిన పోలీస్ జీప్ ఒకటి అటుగా రావడం, అక్కడ ట్రాఫిక్ జామ్ అయిపోవడంవలన ఆగిపోయింది.

జీప్‌లో నుండి క్రిందికి దిగిన సబ్–ఇన్‌స్పెక్టర్ రత్నారావుకి విషయం క్షణాలమీద అవగతమైంది.

అదే సమయానికి పరుగెడుతున్న జీన్స్‌పాంటు యువకుడు రత్నారావు దృష్టిని ఆకర్షించేడు.

## "కుడి ఎడమైతే"



నటీనటులు రాజకీయాలలోకి రావాలని ఉబలాటపడుతుంటే రాజకీయ నాయకులు సినిమాల్లో నటించడానికి ఉత్సాహపడు తున్నారు. రామకృష్ణ హెగే దగ్గ ర్నుంచి నేటి గీతారెడ్డి వరకూ సినిమాల మీద ఆసక్తిచూపిన వారిలో కనుమూరి బాపిరాజు, మహేందర్‌రెడి రాజకీయాలలో ప్రసిద్ధికెక్కినవారే... ప్రస్తుతం మాజీమంత్రి 'గీతారెడ్డి' వార్నింగ్ చిత్రంలో ముఖ్యమంత్రిగా నటిస్తోంది. రిటైర్ అయ్యే వయస్సులో కూడా గీతారెడ్డి ఎంత గ్లామర్‌గా వుంటుందో అందరికీ తెలిసిన విషయమే...! 'కుడిఎడమైతే పొరబాటు లేదుగా...!'

మ్యాస్‌వెట్‌వర్క్

అంతే చేతిలో హేండ్‌స్టిక్‌ని బిగించి పట్టుకుని ఎలాగో అతని వేగాన్ని అందుకుని వెనుక నుండి షర్ట్ కాలర్ చేజిక్కించుకున్నాడు.

షర్ట్ కాలర్ పట్టుకుని వెనక్కి గుంజడంవలన క్షణకాలం ఊపిరి ఆడక ఉక్కిరి బిక్కిరి అయిపోయాడు. పైగా దెబ్బమీద దెబ్బగా కాలర్ బోన్ మీద భుజాల మీద పడుతున్న దెబ్బలకి ప్రాణాలు కడబట్టిపోయినట్టయింది.

నేరస్థలంలోనే నేరస్థుణ్ణి క్షణాలమీద పట్టుకోగలిగానన్న ఆనందం ఎంతోసేపు నిలబడలేదు ఎస్.ఐ. రత్నారావుకి. జీన్స్‌పాంటు యువకుడు ఒక్కసారిగా ఎదురు తిరిగి అతని చేతుల్లో నుండి విడిపించుకోవడమే గాకుండా ఈడ్చి కొట్టాడు మొహంమీద.

హటాత్తుగా తగిలిన దెబ్బకి కళ్ళు పచ్చబడుతుండగా రెండు అడుగులు వెనక్కి తూలాడు ఎస్.ఐ. అదే అదునుగా తిరిగి పరుగందుకోబోయాడు జీన్స్‌పాంటు యువకుడు.

కాని అప్పటికే జీప్‌లో నుండి దిగి అక్కడికి చేరుకున్న కానిస్టేబుల్స్ ఇద్దరు, అక్కడ జరుగుతున్న ఎస్సాల్ట్ చూసి రెచ్చిపోయి లాఠీలు ఎత్తి పట్టుకుని అతని దారికి అడ్డుగా నిలిచి అటకాయించబోయారు. ఆ లాఠీలు తన శరీరాన్ని తాకకముందే రెండు చేతులతోను పట్టుకుని వారిద్దరినీ రఫ్‌గా అవతలికి నెట్టేశాడు.

తక్షణం పరుగందుకుని నేరుగా కనిపిస్తున్న సందులో ప్రవేశించాడు. పరుగెడుతూనే పరిసరాలను సునిశితంగా పరిశీలిస్తున్నాడు. ఆ ప్రదేశంలో కాంతి అంతంత మాత్రంగానే వుంది.

కనుచూపు దూరంలో సరస్వతీ జంక్షన్ పార్క్ ఫెన్సింగ్ దూకి పరుగెడుతున్న ఓ ఆకారం అతని దృష్టిపథం నుండి తప్పించుకోలేక పోయింది.

* * *

ఎస్.ఐ. రత్నారావు పరిస్థితి మయసభలో దుర్యోధనుడి పరిస్థితిలా ఉంది. నేరస్థుడు పారిపోయాడనే బాధకన్నా పబ్లిక్‌లో అదీ తన సబార్డినేట్స్ ముందు తన మీద చేయి చేసుకున్నాడనే విషయం మాత్రం జీర్ణించుకోలేక పోయాడు.

జీన్స్‌పాంటు యువకుణ్ణి తరుముకుంటూ వెళ్ళిన కానిస్టేబుల్స్ కాస్సేపటిలోనే వట్టిచేతులతో తిరిగి రావడంతో పుండుమీద కారం చల్లినట్లయింది అతని పరిస్థితి.

జీప్‌లోవున్న మొబైల్ వైర్‌లెస్ సెట్ యాక్టివేట్ చేసి కంట్రోల్ రూమ్‌కి, సిటీలోని అన్ని పోలీసు స్టేషన్లకు మెసేజ్ పంపించాడు క్షణాలమీద.

ఆ మరుక్షణంలోనే ప్రారంభమయింది బ్రహ్మాండమయిన కూంబింగ్ నేరస్థుని కోసం.

* * *

సుమారు గంట తర్వాత,నేరస్థుడు దొరికాడని టూటౌన్ పోలీసుస్టేషన్‌లో ఉన్నాడని, వైర్‌లెస్‌లో మెసేజ్ వచ్చింది ఎస్.ఐ. రత్నారావుకి.

అతను హుటాహుటిన బయలుదేరి ఐదే ఐదు నిమిషాలలో టూటౌన్ పోలీస్ స్టేషన్ చేరుకున్నాడు. జీపులోంచి ఒక్క దూకులో క్రిందికి దూకిన ఎస్.ఐ. స్టేషన్‌లో ప్రవేశించాడు. కానిస్టేబుల్స్ అతన్ని అనుసరించారు.

స్టేషన్‌లో ప్రవేశిస్తూనే కంటికెదురుగా కనిపించిన నేరస్థుణ్ణి చూసి విపరీతమైన కోపంతో అతని జుట్టు పట్టుకుని శుభ్రంగా వలుగు పెట్టి తలంటుదామని ముందుకొచ్చాడు.

ఇదంతా అంత దూరం నుండే గమనిస్తున్న స్టేషన్ ఇన్‌ఛార్జి గబుక్కున సీట్లోంచి లేచి ఇద్దరికీ మధ్యగా వచ్చేశాడు. రావడంతో ఆగకుండా "కూల్‌డౌన్ మిస్టర్ రత్నారావ్, కూల్ డౌన్" అంటూ అతని చేతిలోని హేండ్ స్టిక్ లాక్కుని టేబుల్ మీద పెట్టాడు. అవుడు చూశాడు ఎస్.ఐ. టేబుల్ మీదున్న బంగారు గొలుసుని.

నేరం చేసిన వాణ్ణి శిక్షించకుండా అతను ఎందుకు అడ్డం పడుతున్నాడో అర్థం కాక ఎస్.ఐ. మొహం కందగడ్డలా పెట్టుకున్నాడు.

అతని మొహంలో కదలాడుతున్న భావాలను అబ్జర్వ్ చేస్తున్న జీన్స్ పాంటు యువకుడు అదో రకమైన చిరునవ్వుతో తన జేబులో నుండి ఓ ఐడెంటిటీ కార్డు తీసి ఎస్.ఐ. కనుల ముందు పెట్టాడు.

మిస్టర్ దినేష్ కుమార్. ఐ.పి.ఎస్. అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అన్న అక్షరాలు చదవగానే షాక్ కొట్టినట్టయింది. అతను అప్రయత్నంగానే అటెన్షన్‌లోకి రావడం సెల్యూట్ చేయడం కూడా జరిగిపోయింది.

అయితే అతనికి అర్థంకాని విషయం ఒక్కటే. నేరస్థుడు దొరికాడన్నారు, ఇంతకీ అతనెక్కడ?

అతని సందేహాలకు సమాధానంగా లాకప్ రూమ్ వైపు వేలెత్తి చూపాడు ఎ.ఎస్.పి. దినేష్ కుమార్.

అటు తలతిప్పి చూసిన అతనికి కటకటాలలో నుండి ఎర్ర చారల బనీను వేసుకున్న పొట్టిగా దృఢంగా వున్న ఓ ముప్పయ్యేళ్ళ వ్యక్తి కనిపించాడు.

అతన్ని చూడగానే గుర్తించాడు. అతని పేరు పైడిరాజు. పిక్ పాకెటింగ్‌లోను, స్నాచింగ్‌లోను అందె వేసిన చేయి. వాడు చట్టానికి పాత చుట్టమే. చివరికి ఎ.ఎస్.పి. దినేష్‌కుమార్ చేతికి చిక్కాడు.

* * *

ఆ తర్వాత ఎస్.ఐ.కి తెలిసింది అసలు విషయం. అది ఏమిటంటే గత రెండు నెలలుగా అనారోగ్య కారణాలవల్ల సిక్‌లీవ్‌లోవున్న ఎస్.ఐ. రత్నారావు తిరిగి ఆ రోజే డ్యూటీలో జాయిన్ అయ్యాడు.

ఐ.పి.ఎస్. ట్రైనింగ్ ముగించుకొచ్చిన దినేష్ కుమార్‌కి నెల రోజుల క్రితం విశాఖపట్నంలో పోస్టింగ్ ఇచ్చారు, ఎ.ఎస్.పి.గా అతను ప్రస్తుతం ప్రొబేషన్ పిరియడ్‌లో ఉన్నాడు. ప్రాక్టికల్ ట్రైనింగ్‌లో ఒక భాగంగానే అతను ఆ రోజు ట్రాఫిక్‌లో నిలబడి ఉన్నాడు. ప్రతిదీ జాగ్రత్తగా వాచ్ చేస్తున్న అతని దృష్టిని మాత్రం గొలుసు దొంగ ఏమార్చలేకపోయాడు. అతన్ని వెంటాడి పట్టుకుందామని కదిలిన అతనికి ఎస్.ఐ. సైంధవుడిలా అడ్డుపడ్డాడు. సివిల్ దుస్తుల్లో వున్న అతనే దొంగ అనుకుని అపోహ పడ్డాడు. అలాగే కానిస్టేబుల్స్ కూడా ఎస్.ఐ. గారి మీద తిరగబడుతున్న వ్యక్తి ఎవరో లైటింగ్ మసక మసకగా వున్న ఆ ప్రదేశంలో గుర్తించలేక పోయారు. ◐